**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది. 19-09-2021.**

## <u>ప్రశాంతంగా ముగిసిన ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ</u>

### *ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ గారు*

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు 8 మండలాల్లో ఎం.పి.టి.సి.లకు మరియు జడ్.పి.టి.సి.లకు సంబంధించి ఎన్నికలు జరగగా, వాటికి సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియ 1) **సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాంటిస్సోరి మహిళా కళాశాల నందు, 2) ఉయ్యూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీనందు, 3) గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ జోన్స్ హై స్కూల్ నందు, 4) ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని నోవా ఇంజనీరింగ్ కళాశాల నందు మరియు 5) కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్ మేరీస్ హై స్కూల్ నందు** ది.19.09.2021వ తేదిన (ఆదివారం) ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు పటిష్టమైన వ్యూహాత్మక, పకడ్బందీ బందోబస్తు ప్రణాళికల మధ్య ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా తగుచర్యలు తీసుకోవడం జరిగింది.

ఈ సందర్భంగా ఎటువంటి అల్లర్లు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరిస్తూ, ఎం.పి.టి.సి.ల మరియు జడ్.పి.టి.సి.ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా విజయవాడ నగర పోలీస్ కమీషనర్ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు స్వయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి పర్యవేక్షించినారు. పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధన్‌రాజు గారు, వెస్ట్ డి.సి.పి. శ్రీ బాబురావు గారు ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి అదేశాలు ఇవ్వడం జరిగింది.

***<u>ఓట్ల లెక్కింపుకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెపిన పోలీస్ కమీషనర్ గారు</u>***

ఎం.పి.టి.సి. మరియు జడ్.పి.టి.సి. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించిన ప్రజలకు, వివిధ పార్టీల నాయకులు, అభ్యర్థులకు, ప్రచార మాధ్యమాల ద్వారా ఎప్పటికప్పుడు చేరవేస్తూ సహకరించిన మీడియా మిత్రులకు మరియు ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని పోలింగ్ ప్రక్రియ మరియు ఓట్ల లెక్కింపు వరకు సమయస్ఫూర్తి, నిబద్ధతతో, రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు ధన్యవాదాలు తెలిపినారు.

-- xx --